# ఆకలీ నీకో నమస్కారం

కె. తాయారమ్మ

పున్నయ్య జబ్బుపడ్డాడు. ఇదివరకట్లా అడుక్కోవడానికి వెళ్ళలేకపోతున్నాడు. ఆకలి రోగం అన్నారు కొందరు. బద్ధకం అన్నారు కొందరు. ఏది ఏమైనా అతను మంచం దిగలేకపోతున్నాడు.

పున్నయ్య తమ్ముడు కీర్తన. వాడు బిచ్చం ఎత్తుకుని వచ్చి ఏ రాత్రికో ఇన్ని గంజి నీళ్ళు పోస్తున్నాడు.

తల్లిదండ్రు లిచ్చిన వారసత్వ సంపద బిచ్చం ఎత్తుకోవడం! కష్టపడి పని చేద్దామన్నా పని దొరకని దేశంలో పుట్టారు వాళ్ళు. జీవితం గురించి ఆలోచన లేని నిర్వికారులు వాళ్ళు.

ఇప్పుడు కీర్తన ఒక్కడే బిచ్చానికెళ్తున్నాడు. పున్నయ్య బక్కగా ఉంటాడు. కీర్తన మాత్రం బొద్దుగా, పొట్టిగా ఉంటాడు.

"దుక్కలా ఉన్నావు- ఏదైనా పని చేసుకుని బ్రతకలేవూ?" అంటూ ముఖాల మీదే తలుపులేసుకున్నారు చాలా మంది.

ఇదివరలో అన్నా తనూ చెరో దిక్కుకీ వెళ్ళి బిచ్చం ఎత్తుకుని, సాయంత్రం తమ పాత పూరింటిలో ఇంత ఉడకేసుకుని తినేవారు.



## న్యాయ దర్శనం

### కాజువల్ పనివారికి అనుకూలంగా తీర్పు

పోస్టు అండ్ టెలిగ్రాఫ్ డిపార్టుమెంటు వారు కాజువల్ లేబరును రోజు కూలీ మీద తీసుకొని పనిచేయించుకుంటున్నారు. అందులో మూడు తరగతులవా రున్నారు. 1. స్కిల్డ్ 2. సెమిస్కిల్డు 3. అన్‌స్కిల్డు. వారి జీతాలు రెగ్యులరుగా అపాయింటు అయి అదే పనిచేసే వారి కంటె చాలా తక్కువ. ఏళ్ళు జరుగుతున్నా వారికి అతీగతీ లేదు. ఇంక్రిమెంటు లేదు. పెన్షను లేదు. లీవు లేదు. పోతే రెగ్యులర్ చేసేందుకు స్కీము కూడా లేదు. వాగ్దానాలే తప్ప తమ గొడవ పట్టించుకునే నాథుడే లేడని, తమ శ్రమను దోచుకుంటున్నారని తమకు తగిన రక్షణ కల్పించమని సుప్రీం కోర్టుకు వెళ్ళారు.

వీళ్ళంతా డైలీ రేటెడ్ కాజువల్ లేబరు కనుక వారి జీతాలు తక్కువగానే ఉంటాయని వారిని ఖాళీలున్నప్పుడే తీసుకుంటామని, రెగ్యులరుగా తీసుకోమని అందుచేత రెగ్యులరుగా పని చేసే వారి జీతాలు, ఇతర సౌకర్యాలు ఇవ్వటం కుదరన్నది డిపార్టుమెంటు.

ఇతర సౌకర్యాలు లేకపోయినా రెగ్యులరుగా ఎంప్లాయి అయిన వాళ్ళ కనీస జీతమన్నా ఇవ్వకపోవటం వారిని దోపిడీ చేయటం క్రిందకే వస్తుందని, తిరిగి వాళ్ళలోనే ఎక్కువ రోజుల సర్వీసు వున్నవారికి కొంత ఎక్కువ జీతమని తరగతులుగా విభజించటం రాజ్యాంగ విరుద్ధమని చాలా కాలం పని చేసినా వారిని రెగ్యులరైజు చేయకపోవటం విచారించవలసిన విషయమని వీరికి రెగ్యులరుగా పనిలో చేరిన వారి జీతం [ఇంక్రిమెంటు లేకుండా] ఇవ్వాలని, ఆ దామాషా ప్రకారం రావలసిన కరవు బత్తెం కూడా ఇవ్వాలని-వారిని రెగ్యులరయిజు చేసేందుకు స్కీమును రూపొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది సుప్రీంకోర్టు.

ఎమ్.ఎస్. శర్మ

---

రాత్రిపూట వీధిలో కూర్చుని మర్నాడు తాము పాడాల్సిన రామదాసు కీర్తనలు, నూతి నరసింహ దాసు కీర్తనలు వల్లేసుకుంటూ ఉండేవాళ్ళు.

ఊర్లో వాళ్ళందరికీ ఇ దో కాలక్షేపంగా ఉండేది. నిజానికి ఆ పేట వాళ్ళందరికీ వీళ్ళిద్దరి మీదా ఎనలేని ఆదరాభిమానా లున్నాయి. వీళ్ళ పూర్వీకులు అందరూ పెద్ద కుటుంబీకులని వాళ్ళకి కొంచెం గౌరవాదరా లున్నాయి... కాని... వీళ్ళని పోషించే స్తోమత మాత్రం వాళ్ళకి లేదు...

రోజులు దొర్లుతున్నాయి.

వున్నయ్య క్షీణించిపోతున్నాడు. అతని పేగులు నకనకలాడిపోతున్నాయి. జబ్బు దారి జబ్బుదైనా, ఆకలి మాత్రం విడిచిపెట్టడం లేదు వున్నయ్యని. తను పూర్వ జన్మలో ఎవరి నోటి దగ్గర కూడు పడగొట్టాడో?...

"బాబూ! ఆకలి, అమ్మా ఆకలి!" అంటూ ఇంట్లోంచే కేకలేస్తున్నాడు. ఒకో రోజు రాత్రి పూట గంజి నీళ్ళు కూడా కరువౌతున్నాయి.

కీర్తనకి ఎవ్వరూ ముష్టి వెయ్యడం లేదు. "తను దుక్కలా ఉండడం పాపమా?... పోనీ ఏదైనా పనిప్పించండి బాబులూ!..." అని ఎవర్నయినా అడిగితే - "నీలాంటి ముష్టోడికి పని ఇస్తే ఇక అడిగినట్టే!" అంటూ చీదరించుకున్నారు. మరి దేశంలో బ్రతకడం ఎలా?"

ఇప్పుడు కీర్తన ఒక్కడే కూర్చుని రాత్రిపూట కీర్తనలు పాడుతున్నాడు.

వున్నయ్య బిచ్చం ఎత్తినన్నాళ్ళూ ఓ పూటయినా కడుపుకి ఇంత తినే వారు అన్నదమ్ములిద్దరూ.

కాని ఇప్పుడు?

కీర్తనకి అన్న గురించిన దిగులు కొంత, ఆకలి బాధ కొంత ఏ మాత్రం ముష్టెత్తలేకపోతున్నానే అనే విచారం కొంత - వీటన్నింటితో క్రుంగిపోతున్నాడు. అయినా చిక్కిపోవడం లేదు. అన్న ఆకారాన్ని చూసి అందరూ ముష్టి వేసేవారు. తామిద్దరూ సుఖంగా బ్రతికే వారు. కాని... కాని... తను ఆ అన్నకి పిడికెడు మెతుకులు కూడా పెట్టలేకపోతున్నాడు.

వున్నయ్య ఆక్రందనలు పేటంతా వ్యాపిస్తున్నాయి. అందరి గుండెలూ జాలితో నిండిపోయాయి.

ఆ పేటలో పెద్ద గోపాలయ్య.

ఆ రాత్రి అందరినీ సమావేశపరిచాడు. వున్నయ్యకి రోజూ ఒక ఇంట్లోంచి భోజనం తీసుకెళ్ళాలని.

ఆ మాట వున్నయ్య చెవులకు సోకి చాలా ఆనందించాడు.

కీర్తన నిర్లిప్తంగా ఉండిపోయాడు.

రోజూ వున్నయ్యకి భోజనం పట్టుకెళ్తూ ఉండేవారు ఒక్కొక్క ఇంటి వాళ్ళు.

అది తిని బ్రతుకున్నాడు వున్నయ్య.

కీర్తనకి దిగులుగా ఉంది. అసూయగా ఉంది. "అన్న అదృష్టవంతుడు" అనుకున్నాడు ఒకటి రెండుసార్లు.

కీర్తన బక్క చిక్కడానికి చేసిన ప్రయత్నాలన్నీ వృధా అయిపోయినాయి. "తనకీ జబ్బొస్తే బావుణ్ణు" అనుకుంటూ రామ కోవెల కెళ్ళి దణ్ణాలు పెట్టాడు ఎన్నోసార్లు.

రోజు కో ఇంటి నుంచి అన్నం వస్తోంది వున్నయ్యకి. అయినా వాడి జబ్బు తగ్గడం లేదు.

"రోజు కో రుచి తింటున్నాడు అన్న." తనకి ఉప్పు రాయి గంజి కూడా దొరడం లేదు. తను దురదృష్టవంతుడు.

ఆ రోజు ఉదయం పది గంటల వేళ అన్నం క్యారేజీ పట్టుకు వచ్చింది గోపాలయ్య కూతురు. అప్పటికే కీర్తన బిచ్చం ఎత్తుకోవడానికి వెళ్ళినట్టున్నాడు.

"వున్నయ్యా!" అంటూ పిలిచిం దా పిల్ల. వున్నయ్య పలకలేదు. వాణ్ణి కుదిపి చూసింది. వాడు కట్టెలా ఉన్నాడు. కదలలేదు. "అమ్మో!" అంటూ ఇంటికి పరుగెత్తింది.

విషయం అర్థం అయ్యింది గోపాలయ్యకి.

అందరినీ పోగుచేసి చెప్పాడు ఈ సంగతి.

ఒక్కొక్కళ్ళే వచ్చి చూసి వెళ్తున్నారు.

కీర్తన వచ్చే వరకూ శవాన్ని ఉంచాలనుకున్నారు. తలుపులు దగ్గరగా వేసుకుని ఎవరి దారిన వారు వెళ్ళిపోయారు.

కానీ కీర్తన ఎంతకీ రాలేదు.

"ఎదవన్నర ఎదవ!"

"ఏడకి ముష్టికి పోయినాడో?"

"సచ్చిన శవాన్ని ఎంతసేపుంచుతాము?"

"పేటలో వోళ్ళు ఇంత గెంజి కాచుకు తాగాలా వొద్దా?"

"రండి ఆణ్ణి ఈడ్చేద్దాం!" అన్నాడు గోపాలయ్య.

పళ్ళెం పట్టి అందరి దగ్గరా డబ్బులు చందా ఎత్తారు ఆ పేట వాళ్ళు.

అనాధ ప్రేత సంస్కారం అంటే ఎంతో ఇష్టం ఈ దేశం వాళ్ళకి.

వున్నయ్య ఇంటి తలుపులు తోసుకుని లోపల ప్రవేశించారు పేట వాళ్ళు.

అక్కడ దృశ్యం చూస్తూనే కొయ్య బారిపోయాడు గోపాలయ్య.

కీర్తన ఎప్పుడు వచ్చాడో ఏమో! ... వున్నయ్య శవం పక్కన కూర్చుని కారేజీ విప్పుకుని అన్నం తింటున్నాడు ఆవురావురుమని.

"ఆకలీ! నీ కో నమస్కారం!" అనుకున్నాడు గోపాలయ్య తనలో.

*

